10-10-2021 ఉదయము మురళి ఓంశాంతి " అవ్యక్త బాప్‌దాదా "

రివైజ్ -11-08-1988 మధువనము

# " సఫలతకు అయస్కాంతం - కలుసుకోవడం మరియు మల్చుకోవడం "

అందరి స్నేహం స్నేహ సాగరంలో ఇమిడిపోయింది. ఇలాగే సదా స్నేహంలో లీనమై ఉండి ఇతరులకు కూడా స్నేహాన్ని అనుభవం చేయిస్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలందరి ఆలోచనలు సమానంగా కలిసిన సమ్మేళనాన్ని చూసి హర్షిస్తున్నారు. ఎగురుతూ వచ్చేవారికి ఎగిరేకళ వరదానం స్వతహాగా ప్రాప్తి అవుతూ ఉంటుంది. బాప్‌దాదా ఇక్కడికి వచ్చిన పిల్లలందరి ఉమంగ-ఉత్సాహాలను చూసి పిల్లలందరిపై స్నేహ పుష్పాల వర్షాన్ని కురిపిస్తున్నారు. సంకల్పాలు సమానంగా కలవడం మరియు సంస్కారాలు బాబా సమానంగా కలవడం - ఇలా కలవడమే తండ్రిని కలవడం. ఇదే తండ్రి సమానంగా అవ్వడం. సంకల్పాల మిలనము, సంస్కారాల మిలనమే నిర్మానంగా అయి నిమిత్తంగా అవ్వడం. సమీపంగా వస్తున్నారు, రానే వచ్చేస్తారు. సేవలో సఫలత యొక్క గుర్తులు చూసి హర్షిస్తున్నారు. స్నేహీలుగా అయి స్నేహ అలలను విశ్వంలో వ్యాపింపజేసేందుకే స్నేహ మిలనంలోకి వచ్చారు. కాని ప్రతి విషయంలో ఇంటి నుండే ధర్మం మొదలవుతుంది (ఛారిటి బిగిన్స్ అట్ హోమ్). మొదట 'స్వయం' మీకు అన్నిటికంటే ప్రియమైన ఇల్లు ఇదే. కనుక మొదట స్వయంతో, తర్వాత బ్రాహ్మణ పరివారంతో, తర్వాత విశ్వంతో. ప్రతి సంకల్పంలో స్నేహం, సత్యమైన నిస్వార్థ స్నేహం, హృదయపూర్వక స్నేహం, ప్రతి సంకల్పంలో సహానుభూతి, ప్రతి సంకల్పంలో దయాహృదయం, దాతృత్వ భావన సహజ స్వభావంగా అవ్వాలి - ఇదే స్నేహ మిలనం, సంకల్పాల మిలనం, ఆలోచనల మిలనం, సంస్కారాల మిలనం. సర్వుల సహయోగం యొక్క కార్యానికి ముందు, సదా సర్వ శ్రేష్ఠ బ్రాహ్మణాత్మల సహయోగము విశ్వాన్ని సహజంగా మరియు స్వతహాగానే సహయోగిగా చేస్తుంది అందువలన సఫలత సమీపానికి వస్తోంది. కలవడం మరియు మల్చుకోవడం అనగా పరివర్తన అవ్వడం - ఇదే సఫలతకు అయస్కాంతం. ఈ అయస్కాంతానికి సర్వాత్మలు చాలా సహజంగా ఆకర్షింపబడి రానే వచ్చేస్తారు.

మీటింగుకు వచ్చిన పిల్లలకు కూడా బాప్‌దాదా స్నేహపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇప్పుడు సమీపంగా ఉన్నారు మరియు సదా సమీపంగానే ఉంటారు. కేవలం బాబాకు మాత్రమే కాదు కాని పరస్పరంలో కూడా సమీపత యొక్క దృశ్యాన్ని బాప్‌దాదాకు చూపించారు. విశ్వానికి ఈ దృశ్యాన్ని చూపించే ముందు బాప్‌దాదా చూశారు. ఇక రాబోయే పిల్లలు మీ అందరి కర్మలు చూసి, ఏ కర్మలు చేయాలి, ఏం

జరగాలి అని సహజంగా అర్థం చేసుకుంటారు. మీ కర్మలే వారి కొరకు కర్మల-ప్రణాళిక (ప్లాను). మంచిది.

అందరూ ప్లాన్లు బాగా తయారుచేశారు. ఎలాగైతే ఈ కార్యం ప్రారంభమవుతూనే బాప్‌దాదా విశేషంగా వర్గీకరణ సేవ చేసేందుకు సూచన ఇచ్చారో అదే సూచన ఇప్పుడు కూడా ఇస్తున్నారు. ఈ మహాన్ కార్యంలో ఏ వర్గమూ మిగిలిపోరాదు అనే లక్ష్యం ఉంచుకోండి. సమయ ప్రమాణంగా ఎక్కువగా చేయలేకపోయినాశ్యాంపుల్(ఉదాహరణ) తప్పకుండా తయారవ్వాలనే ప్రయత్నం లేక లక్ష్యాన్ని తప్పకుండా ఉంచుకోండి. ఇక ముందు ఇదే కార్యాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తూ ఉంటారు. కనుక సమయ ప్రమాణంగా చేస్తూ ఉండండి. కాని సమాప్తి సమయాన్ని సమీపానికితీసుకొచ్చేందుకు సర్వుల సహయోగం ఉండాలి. కాని ఇంత పెద్ద ప్రపంచంలోని ఆత్మలందరిని ఒకే సమయంలో సంపర్కంలోకి తీసుకు రాలేరు. అందువలన 'మేము సర్వాత్మలను సర్వ వర్గాల ఆధారంతో సహయోగులుగా చేసుకున్నాము' అని మీరు నశాతో చెప్పవచ్చు. ఈ లక్ష్యము "సర్వులను సహయోగులుగా ఎలా చేయాలి " అనే కారణాన్ని పూర్తి చేస్తుంది. మీరేం చేస్తున్నారో మాకు తెలియనే తెలియదు అనే ఫిర్యాదు ఏ వర్గం వారికి ఉండిపోరాదు. బీజం వేయండి. ఇక పోతే వృద్ధి అనేది సమయం ఎలా లభిస్తుందో, ఎలా చేయగలరో అలా చేయండి. ఎలా చేయాలి? ఎంత చేయాలి? అని ఇందులో బరువు పడకండి. ఎంత జరగాలో అంత జరగనే జరుగుతుంది. ఎంత చేశారో అంత సఫలతకు సమీపంగా వచ్చారు. ఉదాహరణను తయారు చేయగలరు కదా?



భారతదేశ ప్రభుత్వాన్ని సమీపంగా తీసుకు రావాలనే శ్రేష్ఠ సంకల్పం చేశారు. ఆ సమయం సర్వుల బుద్ధిని సమీపంగా తీసుకొస్తోంది. కనుక బ్రాహ్మణ ఆత్మలందరు ఈ విశేషమైన కార్యార్థం  ప్రారంభం నుండి చివరి వరకు విశేషంగా "సఫలత జరగాల్సిందే" అనే శుద్ధ సంకల్పంద్వారా మరియు బాబాసమానమైన వైబ్రేషన్లను తయారుచేసుకోవడం ద్వారా, విజయం నిశ్చితము అనే దృఢత ద్వారా ముందుకు సాగండి. కాని ఎప్పుడైనా ఏదైనా పెద్ద కార్యం చేయాల్సి ఉన్నప్పుడు, ఎలాగైతే స్థూలంగా కూడా ఏదైనా బరువు ఎత్తేటప్పుడు ఏం చేస్తారు? అందరూ కలిసి సహయోగం చేస్తారు అంతేకాక ఒకరికొకరు ధైర్యం-ఉత్సాహాలను పెంచే మాటలు మాట్లాడ్తారు. చూశారు కదా! అలాగే నిమిత్తంగా ఎవరు ఉన్నా సదా ఈ విశేషమైన కార్యం కొరకు సర్వుల స్నేహం, సర్వుల సహయోగం, సర్వుల శక్తితో కూడిన ఉమంగ-ఉత్సాహాల వైబ్రేషన్లు కుంభకర్ణులను నిద్ర నుండి మేల్కొల్పుతాయి. ఈ విశేషమైన కార్యం కొరకు ఈ అటెన్షన్ ఉంచడం తప్పనిసరి. విశేషంగా మీ స్వంత, సర్వ బ్రాహ్మణాత్మల మరియు విశ్వాత్మల సహయోగంతీసుకోవడమే సఫలతకు సాధనం. ఒకవేళ ఇందులో కొద్దిగా తేడా వచ్చినా సఫలతలో తేడాను తెచ్చేందుకు నిమ్మితంగా అవుతారు అందువలన బాప్‌దాదా పిల్లలందరి ధైర్యంతో కూడిన మాటలను విని అదే సమయంలో హర్షితమయ్యారు అంతేకాక ప్రత్యేకంగా సంఘటన యొక్క స్నేహం కారణంగా స్నేహానికి రిటర్న్ ఇచ్చేందుకు వచ్చారు. చాలా మంచిగాఉన్నారు, అనేకసార్లు చాలా మంచిగా తయారయ్యారు అంతేకాక అయ్యే ఉన్నారు. అందువలన డబల్ విదేశీ పిల్లలు దూరంగా ఉంటున్నా ఎవర్‌రెడీగా అయి ఎగిరేందుకు నిమిత్తమైన విశేషమైన పిల్లలను బాప్‌దాదా తన హృదయానికి హారంగా చేసుకొనిఇముడ్చుకుంటారు. అచ్ఛా.

కుమారీలు కన్నయ్యకు(బాబాకు) చెందినవారిగా ఉండనే ఉన్నారు. కేవలం ఒక శబ్ధం  గుర్తుంచుకోండి - అన్నిటిలో ఒకటి(ఏక్), ఏకమతం, ఏకరసం, ఏక్ బాబా. భారతదేశ పిల్లలకు కూడా బాప్‌దాదా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఎలాంటి లక్ష్యం ఉంచుకున్నారో అలాంటి లక్షణాలను ప్రాక్టికల్‌లోకి తీసుకొచ్చారు. అర్థమయిందా? ఎవరికి చెప్పాలి, ఎవరికి చెప్పరాదు - అందరికి చెప్తున్నారు! నిమిత్తంగా ఉన్నవారికి(దాదీకి) గమనం ఉండనే ఉంటుంది. ఇదే సహానుభూతికి గుర్తు. మంచిది.

మీటింగ్‌కు వచ్చిన సోదర-సోదరీలను బాప్‌దాదా స్టేజి పైకి పిలిచారు :- అందరు బుద్ధిని బాగా నడిపించారు. బాప్‌దాదాకు ప్రతి పుత్రునికి సేవపై గల స్నేహం గురించి తెలుసు. సేవలో ముందుకువెళ్లడం ద్వారా నలువైపులా ఎంతవరకు సఫలత ఉందని కేవలం కొద్దిగా ఆలోచించండి మరియు గమనించండి. ఇకపోతే సేవలో పట్టుదల బాగుంది.

రాత్రి-పగలును ఒకటిగా చేసి సేవ కోసం పరుగెత్తారు. బాప్‌దాదా శ్రమను కూడా ప్రేమ రూపంలో చూస్తారు. శ్రమ చేయలేదు, ప్రేమను చూపించారు. మంచిది. మంచి ఉమంగ-ఉత్సాహాలు గల సాథీలు లభించారు. విశాలమైన కార్యం మరియు విశాలమైన హృదయం ఉన్నాయి. కనుక ఎక్కడ విశాలత ఉందో అక్కడ సఫలత ఉండనే ఉంది. బాప్‌దాదా పిల్లలందరికి సేవలో గల పట్టుదలను చూసి ప్రతిరోజు సంతోషపు పాటను పాడ్తారు. చాలాసార్లు పాటను వినిపించారు - "వాహ్ పిల్లలూ వాహ్!" మంచిది. రావడంలో ఎన్నో రహస్యాలు ఉన్నాయి. రహస్యాలను అర్థం చేసుకునేవారే కదా. ఆ రహస్యాలకు తెలుసు, బాబాకు తెలుసు. (దాదీ బాప్‌దాదాకు భోగ్ స్వీకరింపజేయాలని అనుకున్నారు). ఈరోజు దృష్టి ద్వారానే స్వీకరిస్తాము. అచ్ఛా.

అందరి బుద్ధి చాలా బాగా నడుస్తోంది అంతేకాక ఒకరికొకరు సమీపానికి కూడా వస్తున్నారు కదా! అందువలన సఫలత చాలా సమీపంగా ఉంది. మీ సమీపత సఫలతను సమీపానికి తీసుకొస్తుంది. అలసిపోలేదు కదా? చాలా పని లభించిందా? కాని సగం పని బాబాయే చేస్తారు. అందరిలో మంచి ఉమంగం ఉంది. దృఢత కూడా ఉంది కదా! సమీపత ఎంత సమీపంలో ఉంది? అయస్కాంతం ఉంచితే సమీపత అందరి మెడలో మాలను వేస్తుంది, ఇలా అనుభవమవుతుందా? అచ్ఛా. అందరు చాలా బాగున్నారు.


Dadi Prakashmani ji giving blessings to audience

దాదీల ప్రతి ఉచ్ఛరింపబడిన మహావాక్యాలు (31-3-1988)

బాబా పిల్లలకు ధన్యవాదాలు తెలుపుతారు, పిల్లలు బాబాకు ధన్యవాదాలు తెలుపుతారు. ఒకరికొకరు ధన్యవాదాలు తెలుపుతూ తెలుపుతూ ముందుకు వెళ్లారు. ముందుకు వెళ్లే విధానం ఇదే. ఈ విధి ద్వారా మీ సంఘటన బాగుంది. ఒకరికొకరు 'హా జీ(సరే) అని అన్నారు, ధన్యవాదాలు తెలిపారు తద్వారా ముందుకు వెళ్లారు, ఇదే విధిని అందరూ అనుసరిస్తే ఫరిస్తాలుగా అవుతారు. బాప్‌దాదా చిన్న మాలను చూసి సంతోషిస్తారు. ఇప్పుడు కంకణము తయారయింది, మెడలోని మాల తయారవుతూ ఉంది.

మెడలోని మాలను తయారు చేయడంలో మునిగిపోయి ఉన్నారు. ఇప్పుడు అటెన్షన్ ఉండాలి. ఎక్కువ సేవలోకి వెళ్లినప్పుడు స్వయంపై అక్కడక్కడ అటెన్షన్ తక్కువవుతుంది. అప్పుడప్పుడు 'విస్తారం'లో 'సారం' మర్జ్(గుప్తంగా) అయిపోతుంది, ఎమర్జ్(ప్రత్యక్ష) రూపంలో ఉండదు. ఇప్పుడిలా జరుగుతూ ఉంటుందని మీరే అంటారు. కాని "ఏది జరగాలో అదే జరుగుతూ ఉంది" అని చెప్పే రోజు కూడా తప్పకుండా వస్తుంది. దీపాల మాల మొదట ఇక్కడే తయారవుతుంది. బాప్‌దాదా మిమ్ములను " ప్రతి ఒక్కరి ఉమంగ-ఉత్సాహాలను పెంచే ఉదాహరణ"గా భావిస్తారు. మీ ఐకమత్యమే యజ్ఞానికి కోట వంటిది. 10 మంది ఉన్నా, 12 మంది ఉన్నా మీరంతా కోటకు గోడల వంటివారు. కనుక బాప్‌దాదాకు ఎంత సంతోషమవుతుంది! బాప్‌దాదా అయితే ఉండనే ఉన్నారు కాని మీరు నిమిత్తంగా ఉన్నారు. ఇలాంటి సంఘటన వలె మరో రెండు గ్రూపులు తయారవుతే అద్భుతం జరుగుతుంది. ఇప్పుడు ఇలాంటి గ్రూపును తయారు చేయండి. మొదటి గ్రూపు వారికి పరస్పరంలో స్నేహముంది అని అందరు అంటారు. రకరకాల స్వభావాలైతే ఉండనే ఉన్నాయి కాని 'గౌరవం' ఉంది, ' ప్రేమ ' ఉంది, ' హా జీ ' ఉంది, సమయానికి స్వయాన్ని మల్చుకుంటారుఅందుకే ఈ కోట గోడలు దృఢంగా ఉన్నాయి, అందుకే ముందుకు వెళ్తున్నారు. పునాదిని చూసి సంతోషమవుతుంది కదా. ఈ మొదటి గ్రూపు ఎలా కనిపిస్తోందో అలాంటి శక్తిశాలి గ్రూపు తయారవుతే సేవ వెనుక వెనుకే వస్తుంది. డ్రామాలో విజయమాల నిశ్చయింపబడి ఉంది. కనుక తప్పకుండా ఒకరికొకరు సమీపంగా వచ్చినప్పుడే మాల తయారవుతుంది. ఒక పూస ఒక వైపు ఉండి, రెండవ పూస మొదటి పూసకు దూరంగా ఉంటే మాల తయారవ్వదు. పూసలు కలుస్తూ, సమీపంగా వచ్చినప్పుడే మాల తయారవుతుంది. మీరు మంచి ఉదాహరణగా ఉన్నారు. అచ్ఛా.

ఇప్పుడు మిలనం చేసే కోటాను పూర్తి చేయాలి. రథానికి అదనపు సకాశ్ ఇచ్చి నడిపిస్తున్నామని వినిపించాను కదా. లేకుంటే ఇది సాధారణ విషయం కాదు. అన్నీ చూడాల్సి వస్తుంది కదా. అయినా అన్ని శక్తుల ఎనర్జీ జమ అయి ఉంది కనుక రథం కూడా ఇంత సహయోగం ఇస్తోంది. శక్తుల జమ లేకుంటే ఇంత సేవ చేయడం కష్టమవుతుంది. ప్రతి ఆత్మకు డ్రామాలో పాత్ర ఉంది. ఏదైతే శ్రేష్ఠ కర్మల శక్తి జమ అవుతుందో అది సమయానికి పనికొస్తుంది. ఆత్మల ద్వారా లభించే ఆశీర్వాదాలు కూడా జమ అవుతాయి. ఏదో ఒక విశేషమైన పుణ్యరాశి జమ అయ్యే కారణంగా విశేషమైన పాత్ర ఉంది. రథం నిర్విఘ్నంగా నడవాలి, ఈ పాత్ర కూడా డ్రామాలో ఉంది. 6 మాసాలు తక్కువ సమయమేమీ కాదు. మంచిది. అందరిని సంతోషపరుస్తాము.

అవ్యక్త మురళిల నుండి ఎన్నుకోబడిన కొన్ని అమూల్యమైన మహావాక్యాలు (ప్రశ్న - జవాబులు)

ప్రశ్న :- ఏ శబ్దం యొక్క అర్థ స్వరూపంలో స్థితమవుతూనే అన్ని బలహీనతలు సమాప్తమవుతాయి?

జవాబు :- కేవలం 'పురుషార్థము' అనే శబ్దం యొక్క అర్థ స్వరూపంలో స్థితమవ్వండి. పురుష్ అనగా ఈ రథానికి రథికుడు, ప్రకృతికి యజమాని. ఈ ఒక్క శబ్దం యొక్క అర్థ స్వరూపంలో స్థితమవుతే అన్ని బలహీనతలు సమాప్తమవుతాయి. పురుష్ అనగా ప్రకృతికి అధికారి, అధీనుడు కాదు. రథికుడు రథాన్ని నడిపించేవాడు, రథానికి అధీనమయ్యేవాడు కాదు.

ప్రశ్న :- ఆదికాలంలో రాజ్య అధికారిగా అయ్యేందుకు ఏ సంస్కారాలను ఇప్పటి నుండి ధారణ చేయాలి ?

జవాబు :- మీ ఆది, అవినాశి సంస్కారాలను ఇప్పటి నుండి ధారణ చేయండి. ఒకవేళ చాలాకాలం యుద్ధం చేసే సంస్కారం ఉంటే అనగా యుద్ధం చేస్తూ చేస్తూ సమయాన్ని గడిపితే, ఈ రోజు గెలుపు, రేపు ఓటమి, ఇప్పుడిప్పుడే గెలుపు, ఇప్పుడిప్పుడే ఓటమి, సదాకాలానికి విజయులుగా అయ్యే సంస్కారం తయారవ్వలేదంటే క్షత్రియులని పిలువబడ్తారు, బ్రాహ్మణులని అనరు. బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవతారు, క్షత్రియులు క్షత్రియులలోకి వెళ్తారు.

ప్రశ్న :- విశ్వపరివర్తకులుగా అయ్యే ముందు ఎలాంటి పరివర్తన చేసుకునే శక్తి కావాలి ?

జవాబు :- విశ్వపరివర్తకులుగా అయ్యే ముందు మీ సంస్కారాలను పరివర్తన చేసుకునే శక్తి కావాలి. దృష్టి మరియు వృత్తుల పరివర్తన అవ్వాలి. మీరు దృష్టి ద్వారా చూసే దృష్టలు (ఆత్మలు). దివ్యదృష్టి ద్వారా చూడండి, చర్మచక్షువుల ద్వారా కాదు. దివ్యనేత్రం ద్వారా చూస్తే స్వతహాగా దివ్య రూపమే కనిపిస్తుంది. చర్మచక్షువులు చర్మాన్నే చూస్తాయి, చర్మం కోసమే ఆలోచిస్తాయి - ఇది ఫరిస్తాలు లేకబ్రాహ్మణుల పని కాదు.

ప్రశ్న :- పరస్పరం సోదర-సోదరీల సంబంధంలో ఉన్నా ఏ దివ్యనేత్రంతో చూస్తే దృష్టి మరియు వృత్తి ఎప్పుడూ చంచలమవ్వవు ?

జవాబు :- శరీరధారులైన ప్రతి నారి యొక్క ఆత్మను శక్తి రూపంలో, జగన్మాత రూపంలో, దేవి రూపంలో చూడండి - ఇదే దివ్యనేత్రంతో చూడడం. శక్తి ముందు ఎవరైనా ఆసురీ వృత్తితో వస్తే భస్మమైపోతారు అందువలన మా సోదరి లేక టీచరు అని కాక శక్తిరూపంగా చూడండి. మాతలు, సోదరీలు కూడా సదా తమ శక్తిరూపంలో స్థితమై ఉండాలి. నా

విశేషమైన సోదరుడు, నా విద్యార్థి అని భావించరాదు. వారు మహావీరులు, వీరు శివశక్తులు.

ప్రశ్న :- మహావీరుల విశేషతను ఏం చూపిస్తారు ?

జవాబు :- వారి మనసులో సదా ఒకే రాముడు ఉంటాడు. మహావీరులు రాముని వారైతే, శక్తులు కూడా శివుని వారు. ఏ దేహధారిని చూస్తున్నా మస్తకం వైపు ఆత్మను చూడండి. ఆత్మతో మాట్లాడాలి, శరీరంతో కాదు. దృష్టి కూడా మస్తకమణి పైకి వెళ్లాలి.

ప్రశ్న :- ఏ శబ్ధాన్ని నిర్లక్ష్య రూపంలో ఉపయోగించకుండా ఏ ఒక్క జాగ్రత్త వహించాలి ? అది ఏది?

జవాబు :- ' పురుషార్థిని ' అనే శబ్ధాన్ని నిర్లక్ష్య రూపంలో ఉపయోగించకుండా కేవలం ప్రతి విషయంలో దృఢ సంకల్పం గలవారిగా అయ్యే జాగ్రత్త వహించాలి. శ్రేష్ఠ కర్మలే చేయాలి, శ్రేష్ఠంగానే అవ్వాలి. ఓంశాంతి.

వరదానము :- " వికారాల వంశం యొక్క అంశాన్ని కూడా సమాప్తం చేసే సర్వ సమర్పణ లేక ట్రస్టీ భవ "

ఎవరైతే సమయానికి పనికొస్తుందని పాత సంస్కారాల ఆస్తిని కొంత దాచి ఉంచుకుంటారో వారిని మాయ ఏదో ఒక విధంగా పట్టుకుంటుంది. పాత రిజిస్టరులోని ఒక చిన్న ముక్క ఉన్నా పట్టుబడ్తారు. మాయ చాలా తీక్షణమైనది, దాని క్యాచింగ్ పవర్ (గ్రహించే శక్తి) తక్కువైనదేమీ కాదు కనుక వికారాల వంశం యొక్క అంశాన్ని కూడా సమాప్తం చేయండి. కొద్దిగా కూడా ఏ మూలలోనూ పాత ఖజానాల గుర్తు కూడా ఉండరాదు - వీరినే సర్వ సమర్పణ, ట్రస్టీ లేక యజ్ఞ స్నేహీ, సహయోగులని అంటారు.

స్లోగన్ :- " ఎవరి విశేషత కారణంగానైనా వారితో విశేషమైన స్నేహం ఏర్పడడం కూడా ఆకర్షణే. "

-: ఓంశాంతి :-